# నాగుమణి
# నవ్వింది



డి. రామచంద్రరాజు

# నాగుమణి నవ్వింది

కథాసంపుటి




## ఓ. రామచంద్రరాజు

సెల్: 99083 24214

Email : dasarajamail@yahoo.com

# నాగుమణి నవ్వింది

**డి. రామచంద్ర రాజు**

**కాపీలు :** 1000

**మొదటి ముద్రణ :** జనవరి 2008

**రెండవ ముద్రణ :** మార్చి 2008

**మూడవ ముద్రణ:** ఆగష్టు 2008

**వెల : రూ. 100/-**

**ప్రతులకు :**
**శ్రీమతి డి. సుజాత**
డోర్ నెం. 4/379-2,
హీరోహోండా షోరూం దగ్గర,
వివేకానంద నగర్, కడప-517 503,
ఫోన్ : 9849904514.

**డి.టి.పి. :**

చంద్రగ్రాఫిక్స్,
6-2-99ఎ, టి.నగర్,
తిరుపతి - 517 507.

**ప్రింటింగ్ :**

సి.ఎన్. ప్రింటర్స్,
99, ప్రకాశం రోడ్, తిరుపతి.
ఫోన్ : 2251371

# కృతజ్ఞతలు

కాంక్షతోనో కారణంగానో....... కని
స్వేదంతోనూ శోణితంతోనూ... పెంచి
ఈ జీవితాన్ని రూపించిన వారికీ.......

కట్టెతోనో కరముతోనో....... బాధించి
మాటగానో మంత్రంగానో... బోధించి
ఈ జీవితాన్ని దిద్దించిన వారికీ........

'మామా !'
అంటే కలవరపడి 'ఎవరో' అనుకున్నాను
నా గుడిసెలో వెలసిన పారిజాతమని నిలుచున్నాను
వామనరూపంలో వచ్చిన లక్ష్మీదేవి తాను
ఆ గొప్పతనం ముందు నన్ను నేను తీర్చుకున్నాను
ఆ 'అనురాగ పరస్పరాధీనత' – కీ

నా జీవితాన్ని
ఓ గొప్ప మలుపుతిప్పి
నన్ను తాత్వీకరింపజేసిన
'అనుక్షణికం'... చండీదాసు కూ....
ఈజీవితకాలమంత....

❊ ❊ ❊

# ‘నాగుమణి’ మాత్రమే నవ్వాలని ఏముంది?

సంగీతానికి, సాహిత్యానికి అద్భుతమైన ఒకశక్తి ఉంది.

రెంటికీ పులి గోళ్ళుంటాయి.

ఆ గోళ్ళు గుండెను గీకి వేదనల నెత్తురును తోడేస్తాయి.

నెత్తురుతోపాటు అలౌకికమైన అమృతాన్ని కూడా వెలికితీస్తాయి.

సాహిత్యం లేని జీవితం లేదు.

మరోలా చెప్పాలంటే జీవితం సాహిత్యమే.

అందులోంచే నవలలు పుట్టాయి. సినిమారీళ్ళు కదిలాయి. జీవితం కథలరూపంలో అనాదికాలం నుంచి మనల్ని కదలకుండా అంటుకొని పోయి జీవిస్తున్నది.

“కథ జీవితంలాగా ఉండదు... జీవితం కథలాగా కన్పించదు...” అనికొందరు ఆక్షేపించనూ వచ్చు. గోలపెట్టనూ వచ్చు.

‘కథ’లో పాత్రల కున్న స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు జీవితంలో వ్యక్తులకు ఉండవన్నమాట ఇక్కడ మనం మననం చేసుకోవాలి.

డి.రామచంద్రరాజు గారి కలం నుండి వెలువడిన ‘నాగుమణి నవ్వింది’ అనే పది కథల సంపుటిలో ముచ్చట్లన్నీ అవే.

1991 నుంచి 2004 దాకా రకరకాల పత్రికల్లో ప్రచురించబడ్డ ‘మార్మికమైన’ కథల మణిహారం ఇది.

సంపుటిలోని మొదటికథ ‘పవరు’. నిజంగా పవర్‌ఫుల్! ‘పవర్’ అంటే...

కష్టాలనెదుర్కొనే శక్తి పరిస్థితుల్లోంచే పుట్టుకొస్తుంది.

‘అరే!’ – ‘ఏయ్’! లాంటి ప్రేమభాష ‘పోలీసోళ్ళ’ది.

నాటినుంచి నేటి దాకానూ!

మామూలు మనుష్యులొచ్చేసరికి ఆ భాష గాడితప్పి కాస్తా ‘దొంగనాకొడకా’ దాకా సాగుతుంది. ఎంత వొళ్లు మండినా ‘సినిమాలో మాదిరిగా చిరంజీవి లాంటి హీరో వచ్చి ఆ అన్యాయాన్ని ఆపలేడా?’ అని వూహించుకోవడమే తప్ప, నిజజీవితంలో అలాంటి వింతలూ – విడ్డూరాలూ జరగకపోవచ్చు.

జీవితం చిందరవందరై పోతుంది. చిక్కురొక్కురు ముళ్ళకంపలో ఇరుక్కుపోతుంది. ధైర్యం వుంటే మామూలు మనిషికూడా పులికావచ్చు. కానీ కాదు. కాళిదాసు పులికాకపోయినా పోలీసోడి విజిల్ విని 'భయపడమాకు... వస్తాలే!' అని పరుగెత్తి వెళ్ళేసరికి కథ 'ఖతమ్'!

ప్రస్తుత పరిస్థితులకు అద్దం పట్టేకథ 'ఖతమ్' కాదు... ప్రారంభం అన్నమాట!

రెండోకథ 1998 నాటిది. 'ది వెయిట్'!

వయస్సుకూ సెక్స్‌కూ సంబంధంలేదంటాడు సైకాలజిస్ట్.

ఆడవాళ్ళు కన్పిస్తేచాలు చూపులతోనైనా కరకరా నమిలిమింగే మగవాడి 'సాధికారిక తత్వం' మారిందెన్నడనీ?

ముత్యంగా మూడోకథ 'కన్నీటివాసన' 1996 నాటిది.

మనుమడు ఎంతో అమాయకంగా తాతయ్య నడుగుతాడు – 'తాతా! రాజులయ్య సామికి నీల్లుబోస్తే వాన వస్తాదా?' అని.

'గరీబోళ్ళ గోస సినిగిపోనాది... పోస్టాఫీసని ఎక్కిరిస్తున్నా రందరూ' అన్నదే. పెద్దపెద్దోళ్ళ రాజకీయం జలయజ్ఞాలేం వొరగబెడ్తున్నాయో, ప్రణాళిక లెక్కడికెళ్ళి ఇంకిపోతున్నాయో అర్థంకాదు. కాని 'ఈ కథ' అర్థమైపోయేసరికి కొందరికైనా కళ్ళు తడి కాకుండా ఉండవు.

1991 నాటి నాల్గవ కథ 'ఇదిగో! ఇక్కడిదాకా'!

ఒకప్పటి కొలకతా 'టాలీగంజ్' నుండి హైద్రాబాద్ 'మెహెందీ' దాకా దేశంలో ప్రతివూరి గల్లీలో సాగే కథే ఇది.

'నందలూరు రైల్వే ప్లాట్‌ఫార్మ్' మీది దీనగాథ! ప్రతి నగరం నడిబొడ్డులో సాగే నిరంతర మారణహోమం లాంటి వాస్తవిక చిత్రణ.

'ఏటిదరిమాను' – న్యూజెర్సీ తెలుగు కళా సమితి, రాజ్యలక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కథలపోటీలో తృతీయ బహుమతి పొందిన కథ.

ఫ్యాక్షనిజం వూళ్ళనుంచి నగరాలకు పాకిందా? నగరాల నుండి గల్లీల్లోకి దిగుమతి అయిందా? అనే ముచ్చట తెలియని వాళ్ళుంటారా?

మనం ఔనన్నా – వద్దన్నా ఫ్యాక్షనిజం గల్లీల్లో చెరువు గట్లల్లో, చేల చిత్తడి నేలల్లో బలి అయిపోయిన వృత్తాంతం కొత్తదేం కాదు.

కానీ రచయిత కలం ఊహ వాస్తవికతకు అద్దం పడతుంది.

అది 'బెల్జియం అద్దం' కాకపోవచ్చు. కానీ నిజం తెలుసుకోడానికి అరిచేతిలో ఇమిడే అద్దం ముక్కచాలదూ. ఐదు పేజీల చిన్న అద్దం ముక్కలో ఆ 'గోల' తుడుముకుంటూ అంతమవుతుంది.

హింసకు అది 'అంత'మే కదా!

'గుండె చప్పుళ్ళు' – పదిపేజీల్లో సాగే ద్రవించిన శిల్పం.

చిన్నపిల్లలకే కాదు... ఆకలి, ఆత్మీయత, కంటి కన్నీళ్ళ ఆవేదన ప్రతిగుండెలో ఎక్కడో ఓ మూల తచ్చాడే ముచ్చట 'గుండె చప్పుళ్ళు'.

'శీలమూ – పవిత్రతా' అనేవి మనసుకు సంబంధించినవి....

కన్నీళ్ళతో కడుపు నిండదు... దుఃఖంతో దశ తిరగదు....

కష్టాలను కన్నీళ్ళను అనుభవించడమే జీవితం...

ధైర్యంతో ఆపదలకు ఎదురీదడమే జీవనం...!

ఇవ్వన్నీ 'నోటబల్ కొటేషన్స్' కావు.

'నవ్య' 2004లో ప్రచురించబడ్డ 'చీకటి సవ్వడి' కథలోని మెరుపు వాక్యాలు... జీవిత సత్యాలు...

'సాహితీ వేదిక – చీరాల' వారి తృతీయ బహుమతి పొందిన మరోకథ 'చెమట–చిత్తరువు' – 1996 నాటికథ ఇది.

'సిలక పచ్చా సీరాగట్టి
శెనిగిపూల రయికా తొడిగి
సందెయేల యాడికి బోయావే?
ఓ సిన్నదానా?
నాజుకు... నడుముదానా' అని ప్రారంభమవుతుంది.
బ్రతుకంటే కంబళి మీద పవ్వళింపుకాదు, కత్తి మీదిసాము.
కత్తీ–సామూ తెలియని వాళ్ళకది ఒక విచిత్రమైన బోను.

'మనమంతా బానిసలం
గానుగలం... పీనుగులం
వెనక దగా – ముందు దగా

కుడి ఎడమల దగా, దగా'
రచయిత కలం తన 'తడాఖా' చూయించిన అరుదైన కథ!
'తృప్తి' 1990 (ఆంధ్రజ్యోతి - ఆదివారం) కథ...
నేటికి 17 సంవత్సరాల పూర్వ ముచ్చట...
కేలెండర్లు మారిపోయాయి కాని ఇంకా ఏదీ మారలేదు జీవితంలో
రచయిత కలం మళ్ళీ అందంగా 'ట్విస్ట్' తిప్పిన కథ!
ఇక ఆఖర్న 'నాగుమణి నవ్వింది'-
ఎందుకు నవ్వింది నాగుమణి? అని అడిగేస్తే రచయితగారూ నవ్వారు.
ఆడపిల్ల నవ్వడానికి సవాలక్ష కారణాలుండొచ్చు.
మగవాడు జారుకోడానికి అంతకన్నా ఎక్కువ కారణాలే ఏకరువు పెట్టొచ్చు. 'తానొవ్వక, నొప్పించక, తప్పించుకొని తిరుగువాడు ధన్యుడు' అని పెద్దవాళ్ళు రకరకాలుగా మన మెదడులో నూరిపోసారు. నింపారు.
ఈ కథలన్నీ చదివాక మన మెదడు కాస్తంతైనా 'గిర్రు'మంటుంది. నూరిపోసిన 'సూక్తులు' కిందపడ్తాయి. మనం తెలివిగా అవ్వన్నీ ఏరుకొని తిరిగి నింపుకున్నా 'డి. రామచంద్రరాజు' గారి కథలు కొన్నాళ్ళైనా వెంటపడి, వేటాడి వేధించక మానవు.

**డా॥ జె.పి. వైద్య**
కథా రచయిత, విమర్శకుడు

అదిలాబాద్
ఫోన్ : 08732-223622



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1256**

* * *

**Read other books by D. Ramachandra Raju @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=D.Ramachandra+Raju&id=442**